6/4/57

గొప్ప వేలం

7 వ ఏప్రిల్ న చిక్కడపల్లిలో సింకర్ బిల్డింగు ఉ॥ 9 గం॥లకు మరియు విఠల్ వాడి నారాయణగూడ సమీపమున ఆంజనేయ దేవాలయమువద్ద ఒక పక్కా ఇల్లు ఫైనల్ హరాజా చేయబడును.

వేలయు వారు:

జనతా ఆక్షనర్స్

సుల్తాన్ బజార్ బడీచావుడీ హైదరాబాద్.

సంపుటము 11, సంచిక 89 Estd 1925 Reg 45

గోలకొండ పత్రిక

హైదరాబాద్, శనివారం 6-4-1957 సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ. 4 పేజీలు 1 అణా (లేక 7నయాపైసలు)

జి. వి. రెడ్డి & కో రిజిస్టర్డ్ బ్రాంచి గోపాలపురం తూ॥గో॥ జిల్లా

సర్వసౌకర్యాలతో జాతీయరహదారిలో కేంద్రంగా విజయపురి

కేరళలో రాష్ట్రపతి పాలనకు స్వస్తి

నంబూద్రిపాద్ నాయకత్వంలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పాటు

పార్టీ ఎన్నికల ప్రణాళికను పూర్తిగా అమలుజరుపుతామని కొత్తమంత్రి ప్రకటన

త్రివేండ్రం, ఏప్రిల్ 5

రాష్ట్రాల పునర్నిర్మాణం ఫలితంగా ఏర్పడిన దక్షిణ భారతావనిలోని చిన్నరాష్ట్రమైన కేరళలో భారతదేశ చరిత్రలో తొలివర్యాయం నేటి మధ్యాహ్నం 12-35 గంటలకు కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడింది. ఎన్నికలద్వారా కమ్యూనిస్టు ప్రభుత్వం అధికారానికి రావడం మొత్తం ప్రపంచచరిత్రలో ఇదే ప్రథమం. శ్రీ ఇ- ఎం- ఎస్- నంబూద్రిపాద్, ఆయన 10 మంది సహచరులు నేడు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

అధికారాన్ని స్వీకరించిన వెంటనే ముఖ్యమంత్రి నంబూద్రిపాద్ సుదీర్ఘమైన ప్రకటనలో కమ్యూనిస్టు ప్రభుత్వవిధానాన్ని వివరిస్తూ కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల ప్రణాళికలోని ప్రతి అంశాన్నీ త్వరితగతిలో అమలు పర్చడానికి తన మంత్రివర్గం అన్ని విధాల చర్యల్ని గైకొంటుందని పేర్కొన్నారు.

మంత్రుల ప్రమాణ స్వీకారం

ముఖ్యమంత్రి శ్రీ ఇ-ఎం-ఎస్-నంబూద్రిపాద్ మంత్రులు శ్రీయుతులు సి-అచ్యుతమీనన్, టి-సి- జార్జి, టి-వి- థామస్, కె-సి- గోపాలన్, పి-కె- చాతన్, జి-వి- హుదేద్, డా॥ జోసఫ్ ముండస్సేరి, కె.మూరి కె-ఆర్-గౌరి, డా॥ ఎ-ఆర్-మేనన్, వి-ఆర్-కృష్ణఅయ్యర్ లచే గవర్నర్ శ్రీ జూస్టస్ రామకృష్ణారావు రాజభవనంలో ప్రమాణస్వీకారం చేయించారు. అందులో చివరి ఇరువురూ స్వతంత్ర సభ్యులు.

రాజభవన్ అవరణలో ప్రత్యేకంగా వేసిన పందిరిలో 35 నిముషాల్లో ప్రమాణ స్వీకారం పూర్తయింది. ఊరేగింపుగా వచ్చిన ప్రతిపాదిత మంత్రుల్ని ప్రభుత్వ కార్యదర్శి శ్రీ రాఘవాచారి గవర్నరుకు పరిచయం చేశారు. సమాచారులైన పెద్దఎత్తు సమక్షంలో కమ్యూనిస్టు పార్టీ మంత్రులు రాజ్యాంగ పాక్షికగాను, స్వతంత్రులైన సాక్షిగాను ప్రమాణ స్వీకారం చేశారు. నగర మంతటా నుత్తి కొడవలి జండాలు ఎగురవేయబడ్డాయి.

రాష్ట్రపతి పాలనకు స్వస్తి

కొత్తమంత్రులు ప్రమాణస్వీకారం చేసేముందు 1956 మార్చి 23వ రాష్ట్రపతి మూలో విధించబడిన రాష్ట్రపతి పాలనను రద్దుచేస్తూ రాష్ట్రపతి ఢిల్లీలో ఉత్తర్వు జారీ చేశారు.

నూరుగా 1956 మార్చి 1వ తేదీన పెట్టబడిన రాష్ట్రపతిపాలన 1956 అక్టోబరు తో అంతం కావలసి ఉంది- 1956 ఆగస్టులో పార్లమెంటు రాష్ట్రపతి పాలనను పొడిగిస్తూ తీర్మానం గైకొన్నది- రాష్ట్రాల పునర్నిర్మాణ ఫలితంగా కేరళ రాష్ట్రం ఏర్పడినందున 1956 నవంబరు 1వ తేదీన రాష్ట్రపతి ఉత్తర్వు వెలువడినది.

రాష్ట్రపతి పాలన నేడుతద్దుకావడంతో కేరళలో తొలి కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడింది-

కమ్యూనిస్టు ప్రభుత్వ విధాన ప్రకటన

ప్రమాణ స్వీకారానంతరం ముఖ్యమంత్రి నంబూద్రిపాద్ వెలువరించిన విధాన ప్రకటనలో తానూ, తన సహచరులు కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల ప్రణాళికకు కట్టుబడిఉంటామనీ, తన మంత్రివర్గంనమష్టిగనూ, ప్రతిమంత్రి వ్యక్తిగతంగానూ ఆ కార్యక్రమాన్ని త్వరితగతిలో అమలు జరపడానికి అన్నివిధాల పరిశ్రమిస్తామనీ, శాసన చర్యలద్వారా శక్తికొలదీ ప్రయత్నిస్తామనీ పేర్కొన్నారు-

పార్టీ చాలపెద్ద కార్యక్రమాన్ని ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నదనీ, దాన్ని అమలు జరపడం సాధ్యం కాదని యితరులు శాసిస్తున్నదనీ వచ్చిన విమర్శల్ని ఖండించి, కొన్ని అత్యవసర నిబంధనల్ని జారీచేయడం ప్రభుత్వానికి అవసరం కావచ్చునన్నారు. పార్టీ కార్యక్రమంలోని కొన్ని అంశాలను మూసాయి దాటిల్లుగా రూపొందించి, కొలక్టు కమిటీలకు పంపించి అమలు జరపడం జరుగుతుందనీ, మరికొన్ని అంశాలను పెంటనేగాని, తరువాతగాని ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా అమలు జరపడం జరుగుతుందనీ ఆయన అన్నారు.

బిల్లుల్ని ఆమోదించి అమలు జరపడం అనేది న్యాయంలో కూడిపనని కాబట్టి కార్యక్రమంలోని కొన్ని అంశాలు అత్యవసర నిబంధనల్ని జారీచేయడం ద్వారా అమలు జరుపబడుతుందని ఆయన వివరించారు. ఆవిధముగా శ్రీఅనుక కాల్కాలిక రీతిలో అభిందగలదు- కాని అన్ని అంశాలపై యితర పార్టీలతో కూడ పరిపూర్ణమయిన చర్చజరిపి కేంద్రాన్ని సంప్రతించి తనిచేయవలసిఉంటుంది. ఒకదాని తరువాత ఒకటి చొప్పున మొత్తం కార్యక్రమంలోని అన్నిఅంశాలూ అమలు జరుపబడును.

కాగా, తన సహచరులు తనపై పడిన ఈ గురుతరమైన కార్యభారం వ్యక్తులుగా గాక, 25 సంవత్సరాల చరిత్రగల పార్టీ ప్రతినిధులుగా స్వీకరిస్తామని ఆయన అన్నారు-

ఒక విధానానికి కట్టుబడి పనిచేయాలనీ, యితరప్రశ్నలూ అనేక చిక్కు

4 వ పేజీ చూడుడు.

"అద్భుతాలు చేస్తామనుకోడం లేదు"

కేరళోత్సవంలో శ్రీ బద్దం ఎల్లారెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 5

"కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వంలోకి వచ్చినంత మాత్రాన ఏవో అద్భుత ఫలితాలు సాధిస్తుందని కమ్యూనిస్టులలో కూడా భావించడంలేదు. ప్రభుత్వ నిర్వహణలో అనేక ఇబ్బందులుంటాయి కనుకవాటన్నింటినీ ఎదుర్కొంటూ ప్రజా సౌకర్యాభివృద్ధికి సాధ్యమైనంతకృషి పార్టీ చేస్తుంది" అని యీ వేళ తెలంగాణ కమ్యూనిస్టు ప్రముఖుడు శ్రీ బద్దం ఎల్లారెడ్డి అన్నారు.

కాని కేరళలో కమ్యూనిస్టు పార్టీ అధికారానికి రావడం వల్ల త్రిభుత్వాధికారం కాంగ్రెసు హస్తా వ్యవహారం కాదనీ, కమ్యూనిస్టులు ఎన్నికల ద్వారా కూడా గెలువగలరని యిజాపాతున్నదనీ శ్రీ ఎల్లారెడ్డి పేర్కొన్నారు.

నేడు కేరళ వినోత్సవ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుమిత్రి కార్యాలయంలో జరిగిన సభలో శ్రీ ఎల్లారెడ్డి ప్రసంగిస్తూ కమ్యూనిస్టులతో ప్రభుత్వాన్ని కేంద్రం విర్చాటు చెయ్యవన్నదన్న ప్రచారాన్ని దూరంచేస్తూ కేంద్రం యిప్పటి వరకూ చూపిన ప్రజాస్వామ్య పద్ధతిని ప్రశంసించారు. కేరళలో పార్టీ ప్రభుత్వం ఏర్పడిందంటే అద్భుతాలు సాధించబడతాయని కాదు అనుకోవడం లేదనీ త్రిభాషా సమాచారంతో యితర పక్షాల సహకారంతో అనుభవం సంపాదించి చేయగలిగిన మేర్పు పార్టీ ప్రభుత్వం చేస్తుందనీ ఆయన అన్నారు-

పిమ్మట అల్పాహార విందు జరిగింది.

కేరళ వినోత్సవ సందర్భంగా కమ్యూనిస్టుపార్టీ తరపున మొగల్పురా, కాచాగుడా, చిక్కడపల్లి, కాని, నిజాంబాగ్ లలో బహిరంగ సభలు జరిగాయి- సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి, చందాలు కూడా కొత్త సభ్యత్వాలుగా తెరువబడింది. లక్ష్మీ పతాకాలు పార్టీ కార్యాలయాలపైనలో అలంకరణలతో, [illegible]

ఒరిస్సా కొత్త మంత్రివర్గం

వెనుకటికన్న ఎక్కువ మందితో

కటక్, ఏప్రిల్ 5

ఒరిస్సాలో కాంగ్రెస్ శాసనసభాపార్టీ నాయకుడుగా ఎన్నికైన శ్రీ హరేకృష్ణ మెహతాచే యీ నేడు గవర్నర్ శ్రీ ఫీరూ షేన సాహెబ్‌నుకలిసి కొత్త రాజధాని భువనేశ్వర్‌లో కేవు ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం చేయించారు. తమమంత్రివర్గ సభ్యుల పేర్లను అందజేశారు. ఈ జాబితా ప్రకారం ఒరిస్సాకు 9 మంది మంత్రులు, 4 మంది డిప్యూటీ మంత్రులు (ఇద్దరు వరలో, 4 మంది మంత్రులు, 5 మంది డిప్యూటీ మంత్రులు) గల ప్రభుత్వం నిన్న ప్రమాణ చేయబడినది-

తర్వాత క్రమంగా మంత్రివర్గంలో మరో 3 మంది మంత్రులు ఇద్దరు డిప్యూటీ మంత్రులు చేర్చబోబడగలరని భావిస్తున్నారు. అక్కడ మంత్రివర్గంలో సంఖ్య 18 అవుతుంది.

నేడు జరిగిన మొదటి కేబినెట్ గవర్నర్‌కు అందజేసిన జాబితా ఇది:

మంత్రులు: డా॥ హరేకృష్ణ మహతాబ్ (ముఖ్యమంత్రి), లింగరాజ్ పాణిగ్రాహి, రాధానాథ్ రథ్, జనబంధుసాహు, నిత్యప్రియ మహంతి, ఎదిత్రమోహన ప్రధాన్, నీలమణి రౌత్రాయి, శ్రీమతి వసంత మంజరీ దేవి, శైలేంద్ర నారాయణ భంజ్ దేవ్; ఉపమంత్రులు: అనూప్ సింగ్ దేవ్, సంతాన మహంతి, లాల్ విక్రమాదిత్యసింగ్ జారియా, మహేంద్ర చంద్రసింగ్ దేవ్.

ప్రపంచంలో ఎత్తయిన గోపురం

రోమ్: న్యూమెక్సికో, ఏప్రిల్ 5

ప్రపంచంలో మానవ నిర్మితమైన వాటి అన్నిటిలోకి ఎత్తయిన గోపుర భవనం ఈ ఏప్రిల్ ఒకటో తేదీన పనిలోపెట్టబడింది. దీని ఎత్తు 1610 అడుగులు. ఇది అమెరికాలో టెలివిజన్ ప్రసార గోపురం. న్యూయార్కులో 1250 అడుగుల ఎత్తుగల అతి ఎత్తయిన ప్రభుత్వాధీన ఎంపయిర్ స్టేట్ భవనంలో పోల్చి చూడగా దీని ఎత్తు సంగతి బోధపడుతుంది. ఈ కట్టడాన్ని 30 అడుగుల విభాగాలుగా నిర్మించి ఒక సెక్షన్‌లోకి మరొక సెక్షన్‌ను ఎక్కించారు గంటకు 250 మైళ్ళ వేగంతో వీచే గాలి దెబ్బకు కూడా తట్టుకోటానికి అనువుగా దీనిని నిర్మించారు.

పల్లోండ- చిలుకుర్తి రోడ్డు, డాంవద్ద విమానాశ్రయాల నిర్మాణానికి నిర్ణయం

నాగార్జునసాగర్ ప్రాజెక్టుక్రింది భూముల వ్యవసాయార్థిక సర్వే నిర్వహణ

హైదరాబాద్, ఏప్రిల్ 5

1958 లో ఉపయోగానికి వచ్చేట్లు నాగార్జున సాగర్ వద్ద డకోటా విమానాల కనుగుణమైన విమానాశ్రయనిర్మాణానికి, ఇప్పటివలె దేవరకొండ విడుగా కాకుండా జాతీయ రహదారిని నార్కెట్‌పల్లివద్ద కలుస్తూ నల్గొండనుండి చిలుకుర్తివరకు 26 మైళ్ళ కొత్తరోడ్డు నిర్మాణానికి, ప్రాజెక్టు క్రిందికి వచ్చే ప్రాంతపు వ్యవసాయార్థిక సర్వే నిర్వహణకు నాగార్జున సాగర్ కంట్రోలుబోర్డు 11వ సమావేశంలో నిర్ణయాలు గైకొన్నారు.

నాగార్జున వారధి నిర్మాణం 15వ తేదీకి పూర్తవుతుంది. 32 స్తంభాలుండే యీవంతెనలో 30 స్తంభాల వరకు నిర్మాణంపూర్తయింది. జూన్ నుండి కాటసారులు యీ వంతెనను వాడుకొనే వీలుంటుంది. శకటాలు కాకపోకలు మాత్రం ఆగస్టునుండి అనుమతింపబడుతాయి. ఈ వంతెన వల్ల మద్రాసు - హైదరాబాద్‌ల ముఖ్యదూరం 70 మైళ్ళు తగ్గుతుంది. ఇప్పటివలె బెజవాడమీదుగా అక్కర లేకుండా మాచెర్ల, ఒంగోలుల మీదుగా మద్రాసు చేరుకోవచ్చు.

డాం ప్రాంతాన్నికలుపుతూ నల్గొండ - చిలుకుర్తి ముఖ్య నిర్మించే 26 మైళ్ళ రోడ్డుకు 26 లక్షల వ్యయమౌతుందనీ అంచనగం రాష్ట్ర ప్రభుత్వం, నగం కంట్రోలుబోర్డుభరించాలనీ నిర్ణయించబడింది. ఇక విమానాశ్రయ నిర్మాణానికి భారతప్రభుత్వ ప్రిల్ రేవిరేయేషన్ కంట్రోలర్ సర్వే జరుపుతారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుపనిలో నిమగ్నులైన ఉద్యోగుల నిమిత్తం నిర్మించబడ వలసిన 900 ఇండ్లలో 670 ఇండ్ల నిర్మాణం పూర్తయింది మిగిలినవి మే నెలలోగా సిద్ధమౌతాయి, 40 పడకల సౌకర్యం గల ఒక ఆసుపత్రి హైస్కూలు నిర్మాణాలు సాగుతున్నాయి. మరో ఆరు బారాల్లో వందదుకాణాలకు అనువైన బజారు కేంద్రం సిద్ధమౌతుంది. ఈ ప్రాంతానికంతకూ మాచ్‌ఖండ్ జల విద్యుత్కేంద్రంనుండి జూన్ నాటికి విద్యుచ్ఛక్తి సప్లయి అవుతుంది. ఇక డాం నిర్మాణం విషయములో 9100 అడుగుల పొడవుగల నదికి 2900 అడుగుల వరకు పునాదుల ద్రవ్యకం పూర్తయింది.

భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ వారిచే ప్రాజెక్టుక్రింది ప్రాంతపు వ్యవసాయార్థిక సర్వే నిర్వహించ జేయడానికి కంట్రోలు బోర్డు నిర్ణయించింది. ఇందుకోసం నాగార్జునసాగర్ అడ్మినిస్ట్రేటరు, గోళుశాఖ ఇన్‌స్ట్రక్టరాఫ్ ఎకనమిక్స్ అండ్ పాలిటిక్స్‌నుండి ఒకరు, ఆంధ్రప్రదేశ్ స్టాటిస్టిక్స్ బ్యూరోనుండి ఒకరు, భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థనుండి ఒకరు, ఆంధ్ర విశ్వవిద్యాలయంనుండి ఇరువురితో ఒక సాంకేతిక సంఘాన్ని ఏర్పాటుచేయడానికి కూడా నిశ్చయించబడింది. ఇందుకు సంబంధించి కంట్రోల్ బోర్డు అభివృద్ధి సంఘం 53 వ తేదీన సమావేశ మౌతున్నది.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి అధ్యక్షతన డాం ప్రదేశంలో నాగార్జున సాగర్ కంట్రోలు బోర్డు 11 వ సమావేశం బుధవారంనాడు జరిగినదనుకు ఇంతవరకూ జరిగినప్రగతి సమీక్షించబడి పై నిర్ణయాలు గైకొనబడ్డాయి.

శ్రీ చ్యవన్ ఎన్నిక

బొంబాయిలో నాయకుడుగా

బొంబాయి, ఏప్రిల్ 5

బొంబాయి ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ నేడు కాంగ్రెస్ శాసనసభా పార్టీ నాయకుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

శ్రీ చ్యవన్ యీ సాయంత్రం బొంబాయి గవర్నరుకు తమ మంత్రివర్గ రాజీనామాను అందజేశారు, కొత్త మంత్రివర్గం ఏప్రిల్ 8 వరకూ అధికారంలో ఉండ వలసిందిగా గవర్నర్ కోరారు.

శ్రీ చ్యవన్ తన మంత్రిమండలి సంఖ్యలో మార్పు చేయనున్నట్లు తెలుస్తున్నది. అంటే 13 మంది డిప్యూటీ మంత్రులు, 9వ ఆయన ఈ విషయమై హైకమాండుతో ఢిల్లీలో చర్చిస్తారు.

కాంగ్రెస్ శాసన సభ్యుల సమావేశానికి నేడు 297 మంది హాజరయ్యారు. శ్రీ చ్యవన్ పేరును డా॥ జీవరాజ్ మెహతా ప్రతిపాదించగా శ్రీ ఎం. ఎస్. కన్నంవార్ బలపరిచారు. కాంగ్రెస్ కార్యదర్శి మాధవన్ నాయర్ యీ ఎన్నికకు అధ్యక్షత వహించారు.

మైసూరులో నాయకుని ఎన్నిక నేడే

మాధవన్ నాయర్ రాక

బెంగళూరు, ఏప్రిల్ 5

బొంబాయిలోనూ, బెంగళూరులోనూ నాయకత్వ ఎన్నికను పర్యవేక్షించడానికి కాంగ్రెసు అధిష్ఠాన వర్గంనియోగించిన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కె-సి నాయర్ బొంబాయి యిక్కడికి వచ్చారు. ఉదయం తిరిగి బొంబాయి తిరుగు మళ్లీ యిక్కడికి వచ్చి కాంగ్రెసు శాసనసభా నాయకుని ఎన్నికలో పాల్గొంటారు.

ప్రస్తుత ముఖ్యమంత్రి నిజలింగప్ప తో మాట్లాడి ముఖ్యమంత్రి శ్రీ కె- హనుమంతయ్య, మంత్రివర్గ పోటీ చేయనంగక తెలుస్తున్నది.

రచయితలకు ప్రపంచ వ్యవహారాలు ప్రమేయం

రెండు మూడు భాషల పరిచయమైనా అవసరమని ప్రధాని నెహ్రూ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

"ప్రపంచ వ్యవహారాలు ఎలా పురోగమిస్తున్నాయో బాగా గ్రహించేందుకు వీలుగా భారతీయులు ఎక్కువ భాషలను తెలుసుకొని ఉండడం అవసరమని ప్రధాని నెహ్రూ ఆలిండియా రేడియో ద్వితీయ సాహిత్య సమారోహాన్ని ప్రారంభిస్తూ అన్నారు-

విజ్ఞాన భవనంలో జరిగిన యీ సాహిత్య సమారోహ కార్యక్రమానికి దేశములోని ప్రాంతీయ భాషలకు చెందిన ఉద్దండులంతా దాదాపు 150 మంది అతిథులై వచ్చి పాల్గొన్నారు- ఈ కార్యక్రమం దేశమంతటా ప్రసారం చేయబడింది-

సమాచార ప్రసార శాఖామంత్రి డా॥ వి- వి. కేస్కార్ ప్రధాని నెహ్రూను ఆహ్వానించి సాహిత్య సమారోహ ప్రారంభోత్సవం జరుపవలసిందిగా అభ్యర్థించారు-

ప్రధాని నెహ్రూ నేడు తన ప్రసంగంలో ఇలా అన్నారు:

"రచయితలు ముఖ్యంగా ప్రపంచ వ్యవహారాలన్నింటినీ అవగాహన చేసుకోవాలి. ఇందుకై ఎక్కువ భాషలతో పరిచయం పెట్టుకోవాలి- ఈ విషయంలో మళ్లీ శిశుదశవలె పారంభం జరగాలి. పదేళ్లలోపు వయస్సువారికి ఎక్కువశ్రమ లేకుండానే ఎక్కువ విషయాలు నేర్చుకోవడం జరుగుతుంది. ఇందుకై పెద్దలు పెద్దలు ఉంటాయని ఒక మేధావి సూచనలు చేస్తున్నారు. ఇప్పటికి వస్తున్నాయి. బడిపిల్లలో ఒకప్పుడు గ్రీకులాటిన్ భాషలు ప్రధానం ఎక్కువ ఉండేవి. ఇప్పుడు క్రమంగా ఆయా భాషలు పెంపొందాయి. బడిపిల్లలు వారికి రెండు మూడు భాషలు వచ్చు. ఆ విధంగా పరస్పర సమాలోచనలలో అక్కడి సాహిత్యం పరిపన్నమవుతున్నది-

తర్వాత సాహిత్య సమారోహాలై రేడియో నిర్మిత కార్యక్రమం ప్రసారమైంది.

కార్టూన్ చిత్రాల తయారీ

భారత ప్రభుత్వ ఫిల్మ్సు శాఖ నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

బాలలకోసం విజ్ఞాన ప్రదమైన చిన్నచిన్న చలనచిత్రాలను నిర్మించేందుకుగాను భారత ప్రభుత్వ ఫిల్మ్సు శాఖలో ఒక కార్టూన్ చిత్ర నిర్మాణ విభాగం నెలకొల్పబడింది.

ఫిల్మ్సుశాఖ నిర్మించిన చిత్రాలు దేశంలో మొత్తం 3577 సినిమా హాలులలో ప్రదర్శించ జరుగుతున్నాయి. సగటున ఏటా వీటిని కనీసం 60 కోట్ల మంది ప్రజలు చూస్తున్నారని అంచనా వేశారు.

గత సంవత్సరంలో భారతదేశం అనేక అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో పాల్గొన్నది. 'సింఫొనీఆఫ్ లైఫ్,' 'ఖజారాహో' 'కాశ్మీరులో వసంతోదయం', 'భారత దర్శన్' అనే పేరులతో ఫిల్మ్సు శాఖ నిర్మించిన చిత్రాలకు ఆయా ఉత్సవాలలో బహుమతులు లభించాయి.

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

హైదరాబాద్, ఏప్రిల్ 5

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకోవడానికై 1957 ఏప్రిల్ 7వ తేదీ సాయి 5-30 గంటలకు హైదరాబాదు సుల్తాన్ బజార్‌లోగల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో బహిరంగసభ జరుగుతుంది. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి యీసభకు అధ్యక్షత వహిస్తారు-

ఆ సందర్భంలో మెడికల్ అసోసియేషన్ భవనానికి సమీపంలోగల ఆరోగ్యశాఖ డైరెక్టరు కార్యాలయ పరిధిలో పుష్టికరమైన ఆహార పదార్థాల ప్రదర్శనంకూడా ఏర్పాటు చేయబడుతుంది.

తిరుమలై తిరుపతి దేవస్థాన సమాచారశాఖ

హైదరాబాద్ 6 ఏప్రిల్ 1957 తేదీ శనివారం సాయంత్రం గం. 6-30 లకు తెనారస్ వాస్తవ్యులు శ్రీ కృష్ణ ప్రియాజీ గారిచే భజన సంకీర్తనము జరుపబడును.

మీనన్‌తో బెవాన్

కాశ్మీర్ పర్యటన

జమ్మూలో "ఇండియాయే కాశ్మీరు" అన్న నినాదాలతో ఘనస్వాగతం

జమ్ము, ఏప్రిల్ 5

భారత ప్రభుత్వ మంత్రి శ్రీ వి. కె- కృష్ణమీనన్, ప్రధాని ప్రయివేటు కార్యదర్శి శ్రీ ఎం- ఓ మత్తాయిలతో పాటు బ్రిటిష్ కార్మికపక్ష నాయకుడు అనూరిన్ బెవాన్ మూడు రోజుల కాశ్మీర్ పర్యటనకై ఈనేడ పుండీగఢ్‌నుండి జమ్ము చేరారు-

విమానాశ్రయంలో "ఇండియాయే కాశ్మీర్" అని నినాదాలు మిన్నంటాయి-

రాష్ట్రమంత్రులు, కాశ్మీర అసెంబ్లీసభ్యులు, ప్రభుత్వాధికారులు త్రివిధదళాలు మీనన్, బెవాన్‌లకు, విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు. పలువురు జాతీయ మహానేతలు కార్యకర్తలుకూడా హాజరయ్యారు- బెవాన్‌కికై, మీనన్‌కుకై అని నినాదాలు చేశారు-

బహిరంగ సభలో "ఇండియాయే కాశ్మీర్" అన్న నినాదాలతో ఘనస్వాగతం

కాశ్మీర్ చర్చలకై మళ్ళీ వచ్చిన జారింగ్ అభిప్రాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

కాశ్మీర్ వ్యవహారాలపై నియమించబడిన విశ్వరాజ్య సమితి ప్రతినిధి గున్నార్ జారింగ్ పాకిస్థాన్ నాయకులతో రెండవసారి సంతకాలు చేసి న్యూఢిల్లీకి యీ నేడు వచ్చారు. ఆయన భారతనాయకులతో రెండోసారి చర్చలు జరుపుతారు.

మునుపటి పర్యటనలో జారింగ్ తన కర్తవ్యమేమ ఏమీ వ్యాఖ్యానించలేదు. కాని విలేఖరుల ప్రశ్నలకు జవాబిస్తూ "ఢిల్లీలో చెడ్డగా ఉంది" అన్నారు. ఒక విలేఖరి 'కరాచీలో కల్లగా ఉందేమిటి?' అని ప్రశ్నించగా ఆయన 'లేదు' అన్నారు.

'కరాచీ, ఢిల్లీలో ఎండ వెచ్చగానే ఉంది'

లేబర్ కోర్టు న్యాయమూర్తి ఇంట దొంగతనం

హైదరాబాద్, ఏప్రిల్ 5

కార్మిక న్యాయస్థానం జడ్జి శ్రీ కాశీచంద్ గుప్త యింట యీ నెల్ల జరిగిన దొంగతనం ఒక అల్మారా బద్దలుకొట్టి అందులో ఉన్న ఒక రివాల్వరును మరి 4 జేబు బిలువగల దుస్తులను దొంగిలించి కొంపోయారు. పోలీసు దర్యాప్తు జరుగుతున్నది.

రాష్ట్రపతి పర్యటన

కార్టూన్ చిత్రాల తయారీ

భారత ప్రభుత్వ ఫిల్మ్సు శాఖ నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

బాలలకోసం విజ్ఞాన ప్రదమైన చిన్నచిన్న చలనచిత్రాలను నిర్మించేందుకుగాను భారత ప్రభుత్వ ఫిల్మ్సు శాఖలో ఒక కార్టూన్ చిత్ర నిర్మాణ విభాగం నెలకొల్పబడింది.

ఫిల్మ్సుశాఖ నిర్మించిన చిత్రాలు దేశంలో మొత్తం 3577 సినిమా హాలులలో ప్రదర్శించ జరుగుతున్నాయి. సగటున ఏటా వీటిని కనీసం 60 కోట్ల మంది ప్రజలు చూస్తున్నారని అంచనా వేశారు.

గత సంవత్సరంలో భారతదేశం అనేక అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో పాల్గొన్నది. 'సింఫొనీఆఫ్ లైఫ్,' 'ఖజారాహో' 'కాశ్మీరులో వసంతోదయం', 'భారత దర్శన్' అనే పేరులతో ఫిల్మ్సు శాఖ నిర్మించిన చిత్రాలకు ఆయా ఉత్సవాలలో బహుమతులు లభించాయి.

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

హైదరాబాద్, ఏప్రిల్ 5

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకోవడానికై 1957 ఏప్రిల్ 7వ తేదీ సాయి 5-30 గంటలకు హైదరాబాదు సుల్తాన్ బజార్‌లోగల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో బహిరంగసభ జరుగుతుంది. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి యీసభకు అధ్యక్షత వహిస్తారు-

ఆ సందర్భంలో మెడికల్ అసోసియేషన్ భవనానికి సమీపంలోగల ఆరోగ్యశాఖ డైరెక్టరు కార్యాలయ పరిధిలో పుష్టికరమైన ఆహార పదార్థాల ప్రదర్శనంకూడా ఏర్పాటు చేయబడుతుంది.

తెలుగు సాంస్కృతిక సంఘము

హైదరాబాద్, ఏప్రిల్ 5

వ్యక్తిశ్రీ చాంద్రమాన యుగాది నాడు సంవత్సర వైశాఖ శు- 9 సోమవారం 8-4-57 సాయంత్రము 6 గంటలకు శ్రీరామ నవమి సందర్భముగా హైదరాబాద్ తెలుగు సాంస్కృతిక సంఘం పక్షమున కల్యాణోత్సవము జరిగిన పెంటనే హరికథా చదువుగాన, శ్రీమతి తెలుగు సరసిజాక్షి ఆచార్య భాగవతార్ 'సీతా కల్యాణము' హరికథా కాలక్షేపము చేయుదురు-

ప్రజారోగ్యాభివృద్ధికి కృషి

వైద్యమండలిచే ఉపన్యాసాల ఏర్పాటు

హైద్రాబాద్, ఏప్రిల్ 5

తమను గురించి తమ కుటుంబాలను గురించి ప్రజలు తెలుసుకోవలసిన దాన్ని తెలుసుకొని మంచి ఆరోగ్యంద్వారా జీవితానందాన్ని పొందడానికిగాను నిపుణుల సహకారంతో ప్రజల్ని ప్రమేయపరించే సంకల్పంతో భారత వైద్యమండలి హైద్రాబాద్ శాఖ 'ప్రజారోగ్యవారం'ను నెలకొల్పనది. దీనిద్వారా శారీరక, మానసిక ఆరోగ్యంలోని వివిధ అంశాలపై హిందీ, తెలుగు, ఇంగ్లీషు భాషలలో సమావేశాలు ఏర్పాటు చేయబడును.

అందుమొదటి ప్రసంగం ఏప్రిల్ 8వ తేదీ సాయంత్రం 6 గంటలకు వైద్యుడు దలీ బోలు (సుల్తాన్‌బజార్) లో జరుగుతుంది. కల్నల్ వాష్నీ ప్రసంగిస్తారు.

ప్రజా సోషలిస్టుపార్టీ

కార్యకర్తల సమావేశంలో భవిష్యత్ వ్యవస్థపై చర్చలు

హైద్రాబాద్, ఏప్రిల్ 5

గతరోజు సాయంత్రం పార్టీ కార్యాలయంలో సమావేశమైన ప్రజాసోషలిస్టుపార్టీ కార్యకర్తలు పార్టీ భవిష్యత్ వ్యవస్థపై చర్చలు జరిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజాసోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ జి.సి. కొండయ్య ఈ సమావేశంలో ప్రసంగిస్తూ ఇతర పార్టీలలో ఎన్నికల పొత్తుదృష్ట్యా పార్టీపరిస్థితిని వివరించారు. కొన్ని రాష్ట్రాలలో జనరల్ ఎన్నికలలో పి-ఎస్-పి-కన్నాజయాన్ని ఎదుర్కొందన్నారు. అయితేకొన్ని రాష్ట్రశాసనసభలలోనూ, పార్లమెంటులో సూటుకూడబట్టి తొలిజనరల్ ఎన్నికలలో కంటె ఎక్కువ స్థానాన్ని [illegible]

తెలుగులో కూడ [illegible]ండా ప్రచురణ

హైద్రాబాద్ కార్పొరేషన్‌చే

హైద్రాబాదు, ఏప్రిల్ 5

హైద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ఎజండా, కార్యకలాపాలు ఆంధ్రదేశ్ రాష్ట్రభాష అయిన తెలుగులో కూడ ప్రచురింపబడుతాయని తెలుస్తున్నది. అంతకుముందు అవి ఉర్దూ, ఇంగ్లీషు భాషలలోనే ప్రచురితమయ్యేవి.

శ్రీ నర్సింహారావు ప్రభృతి కార్పొరేటర్లు కొలమంది తెలుగులోకూడా వాటిని ప్రచురించాలని పట్టుపట్టారు.

అస్సాం కాంగ్రెసు పార్టీనాయకత్వం

మహేంద్రమోహన్ చౌదరి విష్ణురాం మెధీల పోటీ సంభవమా?

గౌహతి, ఏప్రిల్ 4

నిన్న అస్సాం ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బిమలప్రసాద్ చాలిహ ఏర్పాటు చేసిన అస్సాం కాంగ్రెసు నాయకుల సమావేశంలో రాష్ట్ర శాసన సభా కాంగ్రెసుపార్టీ నాయకత్వ సమస్య దర్శకు వచ్చింది గాని ఎట్టి నిర్ణయమూ కాకపోయినట్లు తెలియవచ్చింది.

అఖిల భారత కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శులలో ఒకరయిన శ్రీ మహేంద్ర మోహన్ చౌదరికొత్త శాసనసభలో నాయకుడు కావలసి వస్తుందని అనుకున్నారు. శాసనసభా పార్టీ నాయకుడుగా ఎన్నుకోబడటం సంభవమని కాంగ్రెసు వర్గాలలో భావించబడుతున్నది. అయితే ప్రస్తుత ముఖ్య మంత్రి శ్రీ విష్ణురాం మెధీ పోటీపడ్డారట. నాయకుని ఎన్నుకోవడానికి ఏప్రిల్ 10 న జరిగే పార్టీసమావేశానికి కాంగ్రెసు కార్యదర్శి శ్రీ రుద్రనారాయణ అధ్యక్షత వహిస్తారు.

మదీసదర్‌బార్ అగర్‌బత్తి
బిజిస్టర్డ్
అన్నిరకముల బత్తీలకంటే శ్రేష్ఠమైనది

హనుమంతి సం॥ చైత్ర శు॥ పంచమి సా. 4-14 క్షుగ. రా 7 0 రా. మ. 3 10 మొ॥ 4-49 వరకు శాలివాహనశకం: తేది (16-1-1879)

గ్రామదానం-సమాజం

(17)

బ్రహ్మచర్యాశ్రమ లక్షణం శ్రద్ధ, శ్రద్ధగల గ్రామములో బ్రహ్మచర్యం ప్రతిష్ఠాపన అయినట్లే గనక గ్రామదానము జరిగిన గ్రామములో బ్రహ్మచర్యాశ్రమ లక్షణం చాల అవసరం.

—వినోబా.

గోలకొండ పత్రిక
ఫోన్ నెం. 3280
1957 ఏప్రిల్ 6
శనివారము

ప్రభుత్వోద్యోగులకు రాష్ట్రపతి హితవు

రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ యీ మధ్య క్రొత్తఢిల్లీలో శిక్షణ పొందిన ప్రభుత్వోద్యోగుల సమావేశమున ప్రసంగించుచు కొన్ని ముఖ్యమయిన సూచనల గావించియున్నారు. ఈ సూచనలు దేశములోని అన్ని తరగతుల ప్రభుత్వోద్యోగులు శ్రద్ధతో గమనించి అమలు చేయ తగియున్నవి. ప్రభుత్వముయొక్క ప్రతిష్ఠను కాపాడవలసిన కర్తవ్యము ప్రభుత్వోద్యోగులమీద కలదని రాష్ట్రపతి హెచ్చరించియున్నారు. ఈ హెచ్చరికను దేశములోని ప్రభుత్వోద్యోగులందరు పాటింపవలసియున్నది.

తమ కర్తవ్య నిర్వహణలో ప్రభుత్వోద్యోగులు నిష్పక్షపాత స్వభావము మరియు న్యాయసమ్మత దృక్పథమును అలవరచుకొనవలెనని రాజేంద్రబాబు ఉదాటించినారు పరిపాలనా విధులను ఉద్యోగులు చక్కగా నెరవేర్చవలెనన్నచో వారు యీ విధమయిన మనస్తత్వము అలవరచుకొనుట అత్యంత అవసరం. ఇంగ్లీషువారు మన దేశం నుండి వెళ్ళిపోయిన తరువాత దేశము యెదురుకొనిన వివిధ సమస్యలను పరిష్కరించుటలో సివిలియన్ ఉద్యోగులు ప్రశంసనీయముగా సహకరించియున్నారు. దేశములో అభివృద్ధి ప్రణాళికలను విజయవంతముగా అమలుచేసి పరిపాలనా వ్యవస్థను సమర్థవంతముగా నిర్వహించుటలో ఉద్యోగులు తమ కర్తవ్యమును చక్కగా నెరవేర్చవలసియున్నది. రాష్ట్రపతి సూచించిన రీతిగా దేశ శ్రేయస్సుకొరకు ప్రభుత్వోద్యోగులు తమ బాధ్యతలను పక్షపాత రహితముగా, న్యాయ సమ్మతముగా, సమర్థవంతముగా, సంకుచిత దురభిమానాలకు అతీతముగా నెరవేర్చ గలరని ఆశించుచున్నాము.

కొన్ని ప్రభుత్వ నియామకాలు

ఆంధ్రప్రదేశ్ యేర్పడక పూర్వము జరిగిన ప్రభుత్వ నియామకాలు కొన్ని అమలు చేయబడని నిదర్శనాలు మా దృష్టికివచ్చినవి. ఈ విషయమై స్థానిక విద్యావంతులైన యువకులలో కొంత అసంతృప్తి వ్యాపించియున్నది. ఒకసారి యేదైన ఉద్యోగము కారకు నియామకము జరిగినప్పుడు దానిని తప్పక పాటించుట న్యాయమని మేము మనవిచేయుచున్నాము. ఆంధ్రప్రదేశ్ యేర్పడకముందు హైద్రాబాద్ ప్రభుత్వం చేసిన నియామకాలను గౌరవించవలసిన బాధ్యత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారి కలదని మేము మనవి చేయుచున్నాము.

పబ్లిక్ సర్వీస్ కమీషన్‌వంటి బాధ్యతగల సంస్థ చేసిన నియామకాలను చులకనగా త్రోసివేయుటకు వీలు లేదు. ఈ సందర్భమున మా దృష్టికి వచ్చిన నిదర్శనాలలో ఒకటి రెండింటిని గురించి ప్రస్తావించుట అవసరమయియున్నది. 1956 నవంబరుకు పూర్వము పబ్లిక్ సర్వీస్ కమీషన్ శాఖలో కొన్ని ఇంజనీరింగ్ ఉద్యోగాలకొరకు [illegible] లను గోరుచు పబ్లిక్ సర్వీస్ కమీషన్‌వారు ప్రకటనగావించినట్లు మా దృష్టికి వచ్చినది. తరువాత బహుశః అక్టోబరు నెలలో శాఖాలు ఈ పదవుల కొరకు దరఖాస్తుల నిచ్చిన అభ్యర్థులను పబ్లిక్ సర్వీస్ కమీషన్ యింటర్వ్యూచేసినట్లు మాకు తెలిసినది. ఈ ఇంటర్వ్యూ సుమారు రెండువారాలు జరిగినట్లును, యిందులో పబ్లిక్ వర్క్సుశాఖవారు చీఫ్ ఇంజనీయరుగారుకూడ పాల్గొనినట్లు మాకు తెలిసినది. ఈ ఇంటర్వ్యూల ఫలితముగా పబ్లిక్ సర్వీస్ కమీషన్‌వారు కొంతమంది అభ్యర్థుల నియామకము ఆమోదించినట్లు తెలియుచున్నది. కాని యే కారణము వలననో యీ నియామకాలు అమలు చేయబడలేదనికూడ తెలియుచున్నది. ఇందుకు కారణమేమిటో తెలియదు రాష్ట్రం మరియు ప్రభుత్వము యొక్క మార్పు మాత్రమే యిందుకు కారణము కాజాలదు. ఈ మార్పువలననే ఈ నియామకాలు జరుగకపోవుట సహేతుకము కాజాలదు.

ఇటువంటి నిదర్శనాలు యితర ప్రభుత్వ శాఖలలో కూడ కొన్ని కలవని మేము వినినాము. ఇందులో యెంతవరకు సత్యముకలదో మేము ప్రభుత్వంనుండి తెలిసికొనగోరుచున్నాము హైద్రాబాదు ప్రభుత్వము యొక్క నియామకాలను ముఖ్యముగ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌వంటి బాధ్యతగల సంస్థలచేత చేయబడినవానిని గౌరవించి అమలు చేయుట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము యొక్క కర్తవ్యమయియున్నదని మేము మనవి చేయుచున్నాము. ఈ విషయమయి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అన్ని విషయాలను సమగ్రముగా పరిశీలించి సరియైన చర్య తీసికొనగలదని మేము ఆశించుచున్నాము.

రిపబ్లికన్ పార్టీ కొత్తనాయకుడు

ఫిరోజ్‌ఖాన్ నూన్ ఎన్నుకోబడే సూచన

కరాచీ, ఏప్రిల్ 5

డా॥ ఖాన్ సాహెబ్ అసెంబ్లీ సభ్యత్వం రద్దయిన కారణంగా మంత్రి కొత్తనాయకుని ఎన్నుకోవలసి వస్తోన్నదని కాబోయే అసెంబ్లీలోని రిపబ్లికన్ పార్టీ సంకల్పిస్తున్నది.

విదేశాంగమంత్రి ఫిరోజ్‌ఖాన్ నూన్ అనుకూల పార్టీ కొత్తనాయకునిగా ఎన్నిక కావచ్చు.

పశ్చిమ పాకిస్తాన్ హైకోర్టు తీర్పుతో ఖాళీపడిన జాతీయ శాసన సభ స్థానానికి డా॥ ఖాన్ సాహెబ్‌తో ముస్లింలీగ్‌తో సహా వివిధ పార్టీలు పోటీ చేస్తాయి.

గ్రామరాజ్య సభలు

పటమట, ఏప్రిల్ 5

పటమట, కృష్ణాజిల్లాలో ఏప్రిల్ 27, 28 తేదీలలో, గ్రామరాజ్య సభలు యేర్పాటు చేయబడుతున్నవి. గాంధీజీ ఆశించిన గ్రామరాజ్య విధానాన్ని స్థాపించుటకు కార్యక్రమాలు కర్చించి వాని ఆచరణకు మార్గాలు కనుగొనుటకు ఈ సభలందు ప్రయత్నించబడును ఈ సభలకు శ్రీయుత కాళీనారాయణరావు అధ్యక్షతవహిస్తారు ఈ సభలందు గ్రామ రాజ్య విధానమందు నమ్మకమున్న వ్యక్తులందరూ వ్యక్తిగానైనా, రాజకీయ పార్టీల ప్రతినిధులుగానైనా పాల్గొనవచ్చును- కేంద్రరోజుల భోజనసదుపాయము గాన ఒకరూపాయి సభ్యత్వ రుసుము చెల్లించవలసి యుండును-

సమాజ వికాస కార్యక్రమం భారతదేశంలోని గ్రామాల అభివృద్ధిలో విప్లవాన్ని తెస్తుంది

అంతర్రాష్ట్రీయ గోష్ఠిని ప్రారంభిస్తూ మద్రాసు మంత్రి శ్రీభక్తవత్సలం ప్రసంగం

కొడైకానాల్, ఏప్రిల్ 4

"సమాజ వికాస కార్యక్రమం భారతదేశంలోని గ్రామ ప్రాంతాల ప్రజల ఆర్థిక, సాంఘిక పురోభివృద్ధికి తలపెట్టబడిన విప్లవాత్మక ఉద్యమం. అనేక లక్షల మంది గ్రామప్రజల ఆర్థికాభ్యున్నతికి నేడు గా కొనసాగింపబడే యిట్టి మహత్తర కార్యక్రమానికి పాటి ఎక్కడా లేదు ప్రజలలోనేగాక ప్రభుత్వం యొక్క, ప్రభుత్వ నిబంధనయొక్క దృక్పథంలోను, మనస్తత్వంలోను మార్పు తీసుకు వచ్చింది ఈ కార్యక్రమం" అని మద్రాసు వ్యవసాయ మంత్రి శ్రీయం- భక్తవత్సలం సమాజ వికాస కార్యక్రమ అంతర రాష్ట్రీయ ప్రాంతీయ గోష్ఠిని ప్రారంభిస్తూ ఉద్ఘోషించారు.

శ్రీ భక్తవత్సలం తమ ప్రసంగంలో యింకా యిలా చెప్పారు:

"ఇప్పుడు మనం నిర్వహించవలసిన కార్యక్రమాలు గురుతరమైనవి ప్రభుత్వ నిబంధనకేకూడ క్రొత్త దృక్పథాన్ని అలవరచవలసి వున్నది- ఇప్పటి వరకూ మనం సాధించిన ఫలితాలు ప్రశంసనీయంగా వున్నాయి. విదేశాలనుండి వచ్చిన అనేక మంది మన కార్యక్రమాన్ని ప్రశంసించారు.

గ్రామ సీమల సమగ్రాభివృద్ధిలో కొంగ్రొత్త జీవితంతో తళతళలాడుతున్నాయి. పూర్వం దీనులుగా నిండి వుండే గ్రామ ప్రజల ముఖాలు యిప్పుడు తళతళ లాడుతున్నాయి- [illegible] ప్రజలు బలమైన శక్తితో [illegible] చేసి సమష్టి ప్రయోజనకరమైన [illegible] పనులను చేశారు. ప్రజల ఆర్థికశక్తిని పెంపొందించడానికి కృషి జరిగినా, అయితే ఇప్పటికీ కొన్ని ప్రాంతాలలో దారిద్ర్యం, అజ్ఞానం కన్పించకపోవు. దీనవారి సమస్యలను పరిష్కరించడానికి ఎక్కువ శ్రద్ధ పనిచేయాలి.

రిపబ్లికన్ పార్టీ కొత్తనాయకుడు

ఫిరోజ్‌ఖాన్ నూన్ ఎన్నుకోబడే సూచన

కరాచీ, ఏప్రిల్ 5

డా॥ ఖాన్ సాహెబ్ అసెంబ్లీ సభ్యత్వం రద్దయిన కారణంగా మంత్రి కొత్తనాయకుని ఎన్నుకోవలసి వస్తోన్నదని కాబోయే అసెంబ్లీలోని రిపబ్లికన్ పార్టీ సంకల్పిస్తున్నది.

విదేశాంగమంత్రి ఫిరోజ్‌ఖాన్ నూన్ అనుకూల పార్టీ కొత్తనాయకునిగా ఎన్నిక కావచ్చు.

పశ్చిమ పాకిస్తాన్ హైకోర్టు తీర్పుతో ఖాళీపడిన జాతీయ శాసన సభ స్థానానికి డా॥ ఖాన్ సాహెబ్‌తో ముస్లింలీగ్‌తో సహా వివిధ పార్టీలు పోటీ చేస్తాయి-

హిందూ మహాసముద్ర గర్భపరిశీలన

మూడు యేల్ శాస్త్రజ్ఞుల యోచన

న్యూహేవన్, ఏప్రిల్ 5

హిందూ మహాసముద్రంలో కొన్ని లోతైన ప్రాంతాలలో పెద్ద పెట్టున పరిశీలన జరపడానికి గాను యేల్ విశ్వకళా పరిషత్తు శాస్త్రజ్ఞులు మూడు అగస్టు 1వ తేదీన సింహళంనుండి బయలుదేరి వెళ్ళడానికి ఏర్పాట్లు జరిగాయి.

మెడగాస్కర్‌కు ఈశాన్యంగా 700 మైళ్ళ దూరానవున్న సేషల్ ద్వీప ప్రాంతాన ఈ సముద్ర గర్భ పరిశీలన ప్రధానంగా జరుగుతుంది.

ఈ ప్రకటనచేస్తూ, బింగ్‌హామ్ విశ్వకళా పరిషత్తు సముద్ర పరిశోధనాలయం డైరెక్టరయిన ప్రొఫెసర్ డేనియల్ మెరిమన్ ఇలా అన్నారు.

"ప్రధానంగా సేషెల్ ప్రాంతంలో సముద్రజీవ పరిశీలన యింత వరకు ఎన్నడూ జరగలేదు- సముద్రంలోనిజీవరాసులనుగురించి మనకు కొద్దిగా తెలుసు కొనడానికి గాను శాస్త్రజ్ఞులకు, విద్యార్థులకు తోడ్పడగల విధంగా ఈ ప్రాంతానికి సంబంధించిన శాస్త్రవిజ్ఞానవస్తు సంచయం పరిశీలనలో అట్టే ఎక్కువ లేదు. సేషెల్ ప్రాంతంలో సముద్ర జీవ పరిశీలన యింత వరకూ ఎన్నడూ జరగలేదనడానికి ఇదే ఆస్కారమని మేము నమ్మాము.

ఈ పరిశీలన కార్యక్రమంలో 110 అడుగుల నరఫరా ఓడ ఉపయోగించబడుతుంది. ఆ దీవుల పొడవు కుంచా దుర్గమమైనవి కావడం వల్ల ఈ ఓడ వినియోగం అవసరమవుతున్నది- దీనిలో పాటు, సముద్ర జీవ రాసుల నమూనాలను సేకరించడానికి గాను 40 అడుగుల పడవకూడా ఉపయోగించబడుతుంది-

పెద్ద పడవలో పూర్తిసముద్ర పరిశోధనాలయం యేర్పాటు చేయబడి వుంటుంది

ఈ పరిశీలక దళంవారు ఆగస్టు 1వ తేదీన కొలంబోనుంచి బయలుదేరి పడవలను దీవి ప్రయాణ సందర్భంలో మేలైన, చాగోస్ దీవుల వద్ద ఆగి పరిశీలనల జరుపుతారు-

హైదరాబాద్ నగరానికి నీటినరఫరా, డ్రైనేజి పథకం

రు 1 కోటి ఖర్చు అంచనా ప్రభుత్వ పరిశీలన

హైద్రాబాద్, ఏప్రిల్ 5

"1 కోటి రూపాయల ఖర్చుతో హైద్రాబాద్‌నగరానికి నీటినరఫరా డ్రైయినేజి పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశీలించనది- రాష్ట్రము లో ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో పట్టణ ప్రాంతాలలో నీటి నరఫరా డ్రైయినేజి పథకంక్రింద కేటాయింపబడే రు-2 40 కోట్లలో యిది భాగం-

భారతదేశంలోని అన్ని రాజధానులూ కేంద్రం రు 10 కోట్లను కేటాయించినది- ఆంధ్రప్రదేశ్ రాజధానియైన హైద్రాబాద్ అందువలన ఈ పథకంలో చేర్చబడింది

గ్రామీణ, పారిశ్రామిక గృహ నిర్మాణం

ఒక అధికారి క్రిందికి తెచ్చే సంకల్పం

హైద్రాబాద్, ఏప్రిల్ 5

గ్రామీణ మరియు పారిశ్రామిక గృహ నిర్మాణ శాఖ ఆంధ్ర, తెలంగాణలలో వేరువేరుగా కాక ఒకటి అధీనంలో ఉండేటట్లు చేయడానికి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నదని తెలుస్తున్నది.

ఆంధ్రలో ఈ పథకం గ్రామీణ, పారిశ్రామిక మరియు తక్కువ వేతనాలవచ్చేవారి గృహావసరాలిడిస్ట్రాక్ క్రింద, తెలంగాణలో స్థానిక స్వపరిపాలన క్రింద ఉన్నది-

దోమలగూడ, యాకుత్‌పూరాలలోని మురికివాడల నిర్మూలన పథకానికి ప్రభుత్వం రు- 26 లక్షల్ని కేటాయించినది- కేంద్ర పథకం క్రింద తక్కువ వేతనం వచ్చేవారి యిండ్ల నిర్మాణానికి ప్రభుత్వం రు- 23 లక్షల్ని చ్చినది మొత్తం వినియోగమై అయ్యే ఖర్చు రు- 1.3 కోట్లు

రు- 23 లక్షలలోనే ఐ బి- రు- 6 5 లక్షల్ని, కేంద్రం అప్పుగా రు- 13 లక్షల్ని యిస్తుంది- మురికి పేటల నిర్మూలనకు మునిసిపాలిటీలకు రు- 75 లక్షలు అభిస్తాయి-

అఖిలభారత ఓరియంటల్ కాన్ఫరెన్సు

హైదరాబాదు, ఏప్రిల్ 5

అఖిలభారత ఓరియంటల్ కాన్ఫరెన్సు 19 వ సమావేశం ఢిల్లీ విశ్వవిద్యాలయ యాజమాన్యంలో దిశంబరు 27,28 29 తేదీలలో న్యూఢిల్లీలో జరుగుతుంది-

ఉభయ కార్పొరేషన్ల లీనీకరణ శ్రేయస్కరం

సికింద్రాబాద్‌లోని వ్యతిరేకులకు కాంగ్రెసువాదులు నచ్చచెప్పాలని మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచన

హైద్రాబాదు, ఏప్రిల్ 5

హైద్రాబాదు, సికింద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్ల లీనీకరణ వాంఛనీయమని కానుపాలిస్తున్నట్లు స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ కానుబ్రహ్మానందరెడ్డి నేడు విలేఖరులకు చెప్పారు-

అయితే సికింద్రాబాదు కార్పొరేటర్ల లీనీకరణకు వ్యతిరేకిస్తున్నారని ఆయనన్నారు- వారిపై తమనిర్ణయాన్ని రుద్దటం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆశయంకాదని ఆయన అన్నారు- ఉభయనగరాలూ ఒకే కార్పొరేషన్ ఉండటం ప్రయోజనకరమని కాంగ్రెసువాదులు వ్యతిరేకుంటున్నట్లయితే వారు నచ్చచెప్పవలసి ఉన్నదని ఆయన అన్నారు.

హైదరాబాదుకంటె సికింద్రాబాదు కార్పొరేషన్ పరిపాలనా స్థాయి మెరుగుగా ఉండవచ్చునని కాని ఈ కారణంగా లీనీకరణను వ్యతిరేకించడం సరికాదని ఆయన అన్నారు-

ఉభయ కార్పొరేషన్ల ఆదాయాన్ని పెంపొందించడానికి చాలా అవకాశాలున్నవని ఆయనన్నారు- హైద్రాబాదు, ఆంధ్రలలోని ఇతర మునిసిపాలిటీలతో పోల్చిచూస్తే ఇక్కడి ఆదాయం చాలా తక్కువగా ఉంది-

బరిస్సా మంత్రివర్గం

డా॥ మహాతాబ్ నాయకత్వంలో నేడే ప్రమాణ స్వీకారం

కటక్, ఏప్రిల్ 5

డా॥ హరేకృష్ణ మహాతాబ్ నాయకత్వంలో కొత్త బరిస్సా మంత్రి వర్గం రేపు ఏప్రిల్ 6వ తేదీ ఉదయం 11 గంటలకు కొత్త రాజధాని భువనేశ్వరులో ప్రమాణ స్వీకారం చేస్తుందని నేడు అధికారికంగా ప్రకటించబడింది

భారత తొలి స్వాతంత్ర్య సమర 100 వ వార్షికోత్సవ వేడుకలు

ఆగస్టు 15, 16 తేదీలలో ఆంధ్రప్రదేశ్ అంతటా జరపాలని నిర్ణయం

హైద్రాబాదు, ఏప్రిల్ 5

భారత తొలి స్వాతంత్ర్య సమర 100వ వార్షికోత్సవ జాతీయ సంఘ శాస్త్రీకమిటీ నేటి ఉదయం ముఖ్యమంత్రి శ్రీనీలం సంజీవరెడ్డి అధ్యక్షతలో సమావేశమై ఈ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ అంతటా ఆగస్టు 15, 16 తేదీలలో ఉత్సవాలు జరపడానికి ఏర్పాట్లు చేయాలని నిర్ణయించినది.

ఈ ఉత్సవాలు 10వ భారత స్వాతంత్ర్య దినోత్సవంనాడే అవుతాయి.

సెంట్రల్ సెక్రటేరియట్‌లో జరిగిన ఈ సమావేశానికి మంత్రులు, ప్రధాన కార్యదర్శి, వివిధ ప్రభుత్వ శాఖల కార్యదర్శులు హాజరైనారు-

రాష్ట్ర రాజధానిలోనూ, అన్ని జిల్లాలలోనూ అత్యంత ఉత్సాహపూరితంగా ఆ ఉత్సవాన్ని జరపాలని కమిటీ నిర్ణయించినది-

ఆ ఉత్సవ కార్యక్రమ వివరాలు తరువాత రూపొందించి బయటపెడతాయి. భవనాలన్నిటికీ విద్యుద్దీపాలు అమర్చబడటమేగాక వివిధ మ్యేళనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలుకూడ ఈ సందర్భంలో జరుగుతాయి-

ప్రతి జిల్లాకు ఈ సందర్భంలో ఎంత కేటాయించాలో తరువాత నిర్ణయించడ జరుగుతుంది.

1957లో రెసిడెన్సీవద్ద బ్రిటిష్ వారిని తీవ్రంగా ఎదిర్చిన తురాబ్‌ఖాన్ అనేకశతాబ్ద జ్ఞాపకార్థం హైద్రాబాద్ రెసిడెన్సీవద్ద ఒక కట్టడాన్ని నిర్మించడం ఈ కార్యక్రమంలో ముఖ్యమైనది-

కంట్రాక్టర్ల వల్ల రైతులకు ఇబ్బంది

'ఇప్పపువ్వు' సేకరణ సందర్భంగా

హైద్రాబాదు, ఏప్రిల్ 5

నిజామాబాదు జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ జి- వి- కరంధర్, నిజామాబాదుజిల్లా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ రామచంద్ర, దామోదరాచారి ఎం-ఎల్-సి-, నిజామాబాదు మున్సిపాలిటీ సమావేశం కారణంఘాధ్యక్షుడు శ్రీ సి మల్లన్న రెవెన్యూబోర్డు అధికారులు కలిసి "ఇప్ప" పువ్వు పెంచేటట్లు రైతుకు పనిపుల్ని అనుమతించని కారణంగా బీదరైతులు పడుతున్న ఇబ్బందుల్ని వివరించారు. ఇప్పపువ్వు సేకరణ పాడు-గల కంట్రాక్టర్ పనిపుల్ని మేపుకోడానికి కొన్ని యిబ్బందుల్ని కలిగిస్తున్నాడని తెలుస్తున్నది- పనిపుల్ని తమిళికొడుతున్న సంఘటనలు ఉన్నవి

రెవెన్యూబోర్డు కలక్టర్‌కు పంపిన ఒక సర్క్యులర్ లో 'ఇప్ప పువ్వు' సేకరణ అనంతరం ఉదయం 11 గంటల తరువాత పనిపుల్ని తిరగనివ్వ వచ్చునని పేర్కొన్నది-

డా॥ అలగప్ప చెట్టియార్ మరణం

మద్రాసు, ఏప్రిల్ 5

మద్రాసు నగర ప్రముఖుడు డా॥ అలగప్ప చెట్టియార్ దీర్ఘకాల అస్వస్థత అనంతరం నేటిఉదయం అస్తమించారు-

ఇటీవలప్రధానిపదవి చేపట్టిన శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ప్రారంభోత్సవం జరిపారు.

తెలుగు కార్యక్రమంలో శ్రీ పొలనుమ్మి పద్మరాజు, శ్రీ మునిసుబ్బయ్య పరిసంవారావుగార్ల కవితల పఠనం చేయబడ్డాయి. శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ విశ్వనాథ సత్యనారాయణ చర్చలలో పాల్గొన్నారు. తెలుగులో నిర్వహించబడే మద్రాసు-బి. బి. యువజనోత్సవం కేంద్రాలు [illegible] చేయబడినవి.

ఈజిప్టులోని కెనడా రాయబారి ఆత్మహత్య

కెనడా ప్లాన్‌మెంట్ జోహాన్లు

ఒట్టావా, ఏప్రిల్ 5

నిన్న కైరోలో అర్నహత్య చేసుకొన్న అక్కడి కెనడా రాయబారి హార్వర్డు హార్నన్‌కు నిన్న యిక్కడ సమావేశమైన కెనడా పార్లమెంటు జోహాన్లు అర్పించినది-

కార్టర్ కైరోలోనిభవనంపైనుండి క్రిందపడి ఆత్మహత్యచేసుకొన్నాడు-

అయన 1909లో జపానులో జన్మించాడు- అయన చాలకాలం దూరప్రాచ్యంలో గడిపాడు. ఆసియా వ్యవహారాలలో నిపుణుడు-

ఒట్టావా రాజకీయ వర్గాలలో ఆయన ఆత్మహత్య కారణాలపట్ల ఆందోళనను కల్గించినది- లోగడ నార్వేపై అమెరికా కాన్సులేట్ అంతర్గత భద్రతా ఉపసంఘం కొంతవిచారణలు చేసింది తరువాతజరిగినవిచారణలో ఆయనపై ఆరోపణలన్నీ నిరాధారమని తేలింది- నార్వేకు కమ్యూనిస్టులతో సంబంధం ఉన్నదనేది ఆ ఆరోపణలలో ఒకటి- కెనడా రాజకీయ పార్టీలన్నీ ఆయనసంఘ కార్యకలాపాల్ని నిరసించినవి-

కెనడా విదేశాంగమంత్రి పెన్టర్ పియర్సన్ కూడ ఆ ఉపసంఘ కార్యకలాపాల్ని విమర్శించారు-

ఆకాశవాణి సాహిత్యోత్సవాలు

తెలుగు కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

మద్రాసు, ఏప్రిల్ 5

ఆలిండియా రేడియోవారు నిర్వహించిన సాహిత్య గోష్ఠికి సమకూర్చారతప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ప్రారంభోత్సవం జరిపారు.

